Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

సత్యమేవ జయతే

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 19 AMARAVATI, MONDAY, 17th SEPTEMBER, 2018.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 17th September, 2018.

## L. A. BILL No. 19 of 2018

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS ACT, 1971.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-ninth year of the Republic of India as follows:-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Act, 2018.

(2) It shall be deemed to have come into force with effect on and from the 16th July, 2018.

Amendment of Section 2.

Act No. 26 of 1971.

2. In the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 (herein after referred to as the Principal Act) in section 2, for clause(10),the following shall be substituted, namely,-

"(10)'Recording authority' means such officer of the Revenue Department as may be notified by the Collector to be the recording authority for the purposes of this Act or such officer of the Registration Department as may be specified for the purpose of causing provisional mutation in Revenue records electronically;".

Amendment of Section 5.

**3.** In the principal Act, in section 5, in sub-section (1) after the proviso, the following provisos shall be added, namely,-

"Provided further that when the registration is approved by the Registering Officer, the name of the claimant shall be mutated in lieu of name of the executants on real time basis provisionally in electronically maintained data duly assigning notional subdivision number as may be prescribed pending enquiry by the Tahsildar.

Provided also that the provisional mutation shall be confirmed by the Tahsildar electronically by following due procedure under sub-section (3) within 30 days of the registration. The aggrieved person may file an appeal to the Revenue Divisional Officer within a period of 15 days from the date of order of the Tahsildar and decision of the appellate authority thereon shall subject to the provisions of section 9 be, final.".

Repeal of Ordinance No.4 of 2018

4 The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2018 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

As a part of Revenue Reforms, it is proposed to introduce Auto Mutation policy, where provisional Mutation will be done at Sub-Registrar level when any new sale deed, gift deed and partition deed is executed to facilitate the public.

A committee was constituted with field level officers (Joint Collectors) and officials of Registration and Survey Department to examine the matter on implementation of Auto Mutation Policy for the purpose of increasing transparency in providing of Revenue services.

After taking into consideration of the suggestions of the said Committee, the Chief Commissioner of Land Administration & Spl. C.S., Andhra Pradesh, has sent proposal for Auto Mutation Process as follows:

(1) .Once., the Registration Officer approves the Registration of the property, the name of the claimant will be mutated provisionally in the electronic data maintained by Revenue Department on real time basis.

(2) Title enquiry will be conducted by Tahsildar and confirm the provisional mutation within 30 working days from the receipt date of provisional mutation.

(3) The Tahsildars proceedings shall be communicated to the interested parties as per Section 5(4) of the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 and through SMS & e-mail also.

(4) In case of rejection of provisional mutation, the entire file along with connected records will be transferred electronically to Revenue Divisional Officer login i.e., the appellant authority for early disposal.

(5) Aggrieved party can file appeal before the Revenue Divisional Officer (Appellate Authority) through Mee seva in Form-XIX. Appellate Authority shall dispose of the appeal within 30 working days from the date of filing of appeal.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 (Act No 26 of 1971) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2018 (A.P. Ordinance No. 4 of 2018) was promulgated by the Governor on the 11th July, 2018.

**K.E. KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
Revenue, Stamps, Registration & Endowments

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K.E. KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
Revenue, Stamps, Registration & Endowments

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, సెప్టెంబరు 17వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018లోని 19వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల చట్టము, 1971ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల (సవరణ) చట్టము, 2018 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2018, జూలై 16వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల చట్టము, 1971 లోని 2వ పరిచ్ఛేదములో గల ఖండము (10)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను. అదేదనగా,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1971లోని 26వ చట్టము.

"(10) 'రికార్డింగ్ ప్రాధికారి' అనగా ఈ చట్టమునకు సంబంధించినంతవరకు రికార్డింగ్ ప్రాధికారిగా ఉండుటకుగాను కలెక్టరుచే అధిసూచించబడునట్టి రెవిన్యూ శాఖకు చెందిన అట్టి అధికారి లేదా ఎలక్ట్రానికల్‌గా రెవిన్యూ రికార్డులలో తాత్కాలికంగా మార్పు చేయు నిమిత్తము నిర్దిష్టపరచబడునట్టి రిజిస్ట్రీకరణ శాఖకు చెందిన అట్టి అధికారి అని అర్థము;".

3. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపులను చేర్చవలెను, అవేవనగా,- 5వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అంతే కాకుండా, రిజిస్ట్రీకరణ అధికారిచే రిజిస్ట్రీకరణ ఆమోదింపబడినపుడు, తహసీల్దారు విచారణ పెండింగులో ఉండగా విహితపరచబడునట్టి నోషనల్ సబ్ డివిజన్ నంబరును తగు విధముగా కేటాయిస్తూ ఎలక్ట్రానికల్‌గా నిర్వహించబడిన సమాచారములో తాత్కాలికముగా వాస్తవ సమయ ప్రాతిపదికపై దస్తావేజు కర్తల పేరుకు బదులుగా క్లెయిందారు పేరును మార్చవలెను.

అంతే కాకుండా ఇంకనూ, రిజిస్ట్రీకరణ జరిగిన 30 దినములలోగా ఉపపరిచ్ఛేదము (3) క్రింద తగిన కార్య విధానమును అనుసరించుట ద్వారా తాత్కాలిక మార్పు ఎలక్ట్రానికల్‌గా తహసీల్దారుచే ఖాయపరచబడవలెను. వ్యధితుడైన వ్యక్తి, తహసీల్దారు జారీ చేసిన ఉత్తరువు తేదీ నుండి 15 దినముల కాలావధిలోపల రెవిన్యూ డివిజనల్ అధికారికి అపీలు దాఖలు చేసుకొనవచ్చును మరియు అందుపై అపిలేటు ప్రాధికారి నిర్ణయము, 9వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, అంతిమమైనదై ఉండవలెను.".

4. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2018ను ఇందు మూలముగా రద్దు చేయడమైనది. 2018లోని 4వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రజల సౌలభ్యం కొరకు ఏదేని కొత్త విక్రయ దస్తావేజు, దాన పత్రం మరియు పార్టిషన్ దస్తావేజు అమలు చేయబడినపుడు సబ్ రిజిస్ట్రారు స్థాయిలో తాత్కాలిక మార్పు చేయబడుటకు రెవిన్యూ సంస్కరణలలో భాగంగా స్వయం మార్పిడి విధానాన్ని ప్రవేశపెట్టుటకు ప్రతిపాదించడం జరిగింది.

రెవిన్యూ సేవలను సమకూర్చుటలో మెరుగైన పారదర్శకత నిమిత్తము స్వయం మార్పిడి విధానాన్ని అమలుచేయు విషయంలో పరీక్ష జరిపేందుకు క్షేత్రస్థాయి అధికారులు (జాయింటు కలెక్టర్లు) మరియు రిజిస్ట్రీకరణ మరియు సర్వేశాఖ అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

సదరు కమిటీ చేసిన సూచనలను పరిశీలనలోకి తీసుకొనిన తరువాత ఆంధ్రప్రదేశ్ భూ పరిపాలన ముఖ్య కమీషనరు మరియు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, స్వయం మార్పిడి ప్రక్రియ నిమిత్తం ఈ క్రింది విధముగా ప్రతిపాదనను పంపించడం జరిగింది:

(1) ఆస్తి యొక్క రిజిస్ట్రీకరణను రిజిస్ట్రీకరణ అధికారి ఒకసారి ఆమోదించిన తరువాత, రియల్‌టైము ఆధారంగా రెవిన్యూ శాఖచే నిర్వహించబడిన ఎలక్ట్రానిక్ డేటాలో క్లెయిముదారు పేరును తాత్కాలికముగా మార్పు చేయడం జరుగుతుంది.

(2) తాత్కాలిక మార్పిడి తేదీ అందిన 30 పనిదినముల లోపల, తాసీల్దారుచే హక్కు విషయములో విచారణ జరిపించబడి, తాత్కాలిక మార్పిడిని ఖాయపరచడం జరుగుతుంది.

(3) ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల చట్టము, 1971 యొక్క 5(4) పరిచ్ఛేదము ననుసరించియు, ఎస్ఎమ్ఎస్ మరియు ఇ-మెయిలు ద్వారా కూడా, తాసీల్దారు యొక్క ప్రొసీడింగులను, హితము కలిగిన కక్షిదారులకు అందజేయడం జరుగుతుంది.

(4) తాత్కాలిక మార్పిడి తిరస్కరించబడిన సందర్భంలో సంబంధిత రికార్డులతో పాటు ఫైలునంతనూ, దానిని సత్వరంగా పరిష్కరించేందుకు అపిలేటు ప్రాధికారి అనగా రెవిన్యూ డివిజనలు అధికారి లాగిన్‌కు, ఎలక్ట్రానిక్ పద్ధతిలో బదిలీ చేయడం జరుగుతుంది.

(5) వ్యధితుడైన కక్షిదారు, రెవిన్యూ డివిజనల్ అధికారి (అపిలేటు ప్రాధికారి) సమక్షమున 'మీసేవ' ద్వారా ఫారం-XIX లో అపీలు దాఖలు చేసుకొనవచ్చును. సదరు అపీలు దాఖలు చేయబడిన తేదీ నుండి 30 పనిదినముల లోపల అపీలు ప్రాధికారి, సదరు అపీలును పరిష్కరించవలెను.

తదనుసారంగా, స్వయం మార్పిడి విధానాన్ని అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల చట్టము, 1971 (1971లోని 26వ చట్టము)ను తగురీతిగా సవరించుటకు నిర్ణయించబడినది.

శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి, సమావేశములో లేనందుననూ పై నిర్ణయమును వెంటనే అమలు చేయవలసిన అవసరమున్నదని భావించబడినందుననూ, గవర్నరు, 2018, జూలై 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల (సవరణ) అధ్యాదేశము, 2018 (2018లోని 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీ చేయడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలు చేసేందుకుగాను సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశ పెట్టడం జరిగింది.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవాదాయ శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాస్ బుక్కుల (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవాదాయ శాఖ.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.